
# 18

# నీడ మరియు నిజం

## (10:1-18)

హెబ్రీ గ్రంథకర్త తన సుదీర్ఘ వాదనను ముగించి (5వ అధ్యాయములో ప్రారంభమైన దానిని)[1] తన గ్రంథపు ముగింపు అయిన 3½ అధ్యాయముల ప్రోత్సాహమును యిస్తున్నాడు. ఈ ఆఖరి భాగములలో అతడు కొన్ని వేదాంత విషయాలను చర్చిస్తున్నాడు. ప్రాథమికంగా మన వాక్య భాగములను క్రీస్తు మరియు క్రైస్తవ్యం యొక్క ఘనత లేదా ఆధిక్యతకు సంబంధించి చివరి మాటగా చెప్పవచ్చు. దీని ముందున్న వచనములు బలి అర్పణను గురించినవి కావడంతో, ఈ వాక్య భాగం క్రీస్తుని బలి అర్పణ యొక్క ఆధిక్యతను గురించిన చివరి మాటలు అని కూడా చెప్పవచ్చు.

ఇందులోని వాక్య భాగములు నీడ మరియు నిజాలకు మధ్యగల వ్యత్యాసాన్ని చూచిస్తున్నాయి: "ధర్మశాస్త్రము రాబోవుచున్న మేలుల *ఛాయ* గలదియే గాని, ఆ వస్తువుల *నిజస్వరూపము* గలది కాదు" (10:1ఎ; నొక్కి చెప్పింది నాది). "ఛాయ" అనే పదం (*skia*) నుండి రాగా "నిజస్వరూపము" (*eikon*) నుండి వచ్చింది. దీనినుండే "స్వరూపము" అను పదం వచ్చింది (KJVను చూడు). పాత నిబంధన (మోషే ధర్మశాస్త్రము) ఛాయారూపము కాగా క్రొత్త నిబంధన (క్రైస్తవ్యం) నిజ స్వరూపము. మొదటిగా నీడ కనబడుతుంది తరువాత అసలు దృశ్యం కనబడుతుంది (చూడు గలతీయులకు 3:19, 24). మీరు ఒక భవనం ప్రక్కన నిల్చున్నారనుకోండి, ఆ భవనం మూలకు ఎవరో ఒకరు వచ్చినట్లు మీకు ఒక నీడ పడుతుంది. కానీ మనిషి ప్రత్యక్షంగా కనబడడు. తర్వాత వెంటనే ఒక మనిషి కనబడతాడు.



నీడ నిజమునకు సంబంధించియుంటుంది. ఇది ఆ వ్యక్తి రూపం, ఆకారములను గురించిన ఒక అవగాహనను ఇస్తుంది. మరో విధంగా చెప్పాలంటే, నీడ నిజమునకు మిమ్ములను సిద్ధపరుస్తుంది.[2]

నీడ మరియు నిజ స్వరూపమునకు గల తేడాను హెబ్రీయులకు 10 సూచిస్తుంది. మనమిప్పుడు చూస్తున్నట్లుగానే, నీడ మంచి విషయాలను గురించి వాగ్దానం చేస్తుండగా, నిజం వాటిని *అందిస్తుంది* (1 వ.).

**1. అనేకులు vs. ఒకటి**

ఛాయా స్వరూపములో అనేక అర్పణలుండగా (1, 3 ,11 వచనాలు). నిజస్వరూపములో ఒకే అర్పణ ఉంది (12, 14 వచనాలు).

**2. తరచుగా vs. ఒక్కసారే**

ఛాయా రూపములో బలులు ప్రతి సంవత్సరం తరచుగా జరుగగా, నిజ స్వరూపములో ఒక్కసారే బలి అర్పింపబడుతుంది (12 వ.).

**3. అసంపూర్ణం vs. సంపూర్ణం**

ఛాయా రూపములో అర్పణలు మనిషిని సంపూర్ణునిగా చేయలేకపోగా (1 వ.). నిజ స్వరూపములో అర్పణలు మనిషిని దేవుని దృష్టిలో సంపూర్ణునిగా చేశాయి (14 వ.).

**4. పాపజ్ఞప్తి vs. శుద్ధత**

ఛాయా రూపములోని అర్పణలు మనిషి పాపమును మరలా జ్ఞప్తిచేస్తూ అతని మనస్సాక్షిని శుద్ధీకరించలేకపోగా (2, 3 వచనాలు). నిజస్వరూపములోని అర్పణలు వ్యక్తి మనస్సాక్షిని శుద్ధీకరిస్తున్నాయి (చూడు 9:14).

**5. చేయలేక vs. చేయగల**

చేయడం ఛాయా రూపములోని అర్పణలు పాపమును – తీసివేయలేకపోయాయి (4, 11 వచనాలు). కానీ, నిజస్వరూపములోని అర్పణలు పాపమును – తీసివేశాయి (10, 12, 15–17 వచనాలు).

**6. బాహ్య vs. అంతరంగము**

ఛాయా రూప అర్పణలు బాహ్యాపరమైన ఆచారములపై దృష్టి ఉంచాయి. అయితే నిజ స్వరూప అర్పణలు హృదయానుసార విధేయతననుసరించి ఉన్నాయి (5–9 వచనాలు).

ఎడ్లు మరియు మేకల రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము అని 4వ వచనం చెప్తుంది. ఈ వాక్యం కీర్తన 40:6–8లోని వాక్య భాగమునకు దారి తీస్తుంది. హెబ్రీ గ్రంథకర్త ఈలాగు ప్రారంభిస్తున్నాడు, "కాబట్టి ఆయన [యేసు] ఈ లోకమందు ప్రవేశించునప్పుడు [యేసు శరీరధారి అవడం] ఈలాగు చెప్పుచున్నాడు ..." (5ఎ వ.). తరువాత 5 నుండి 7 వచనములను కీర్తన 40 నుండి ఉదహరించిన తరువాత అవి యేసుచే చెప్పబడ్డాయన్నట్టుగా చెప్తున్నాడు. దావీదు 40వ కీర్తనలు వ్రాస్తున్నప్పుడు అతడు తన గురించే వ్రాస్తున్నాడు, కాని దావీదు అతని వంశములను గురించిన ప్రవచనములు అంతిమంగా యేసునందు నెరవేరినట్లు హెబ్రీ గ్రంథకర్త చెప్తున్నాడు.

కీర్తనలు 40:6–8 వాక్య భాగమును హెబ్రీయులకు 10:5–7లో ఉదహరించిన తరువాత అందులోని మొదటి భాగమును 10:8లో గ్రంథకర్త వివరిస్తున్నాడు. చెల్లించబడిన అర్పణలు (దేవున్ని సంతోషపెట్టనివి) మోషే ధర్మశాస్త్రమును అనుసరించినవని అతడు చెప్తున్నాడు. తరువాత అతడు కీర్తనలు 40:7, 8 వాక్య భాగమును ఉదహరిస్తున్నాడు. పశు బలులు దేవుని చిత్త వ్యతిరేకము కాగా క్రీస్తుని బలి దేవుని చిత్తానుసారమైనవని చెప్తున్నాడు.

ఒక వ్యక్తి ఏక కాలంలో రెండు విధానాలను అంగీకరించలేడు అన్నది ఇక్కడ ముగింపు. మొదటి విధానం (పాత నిబంధన ప్రకారం అర్పించబడిన బలులు) దేవుని సంతోషపర్చలేవు కాబట్టి దీనికి ప్రత్యామ్నాయంగా రెండవ విధానం (యేసుని అర్పణ) అమలులోకి తేబడింది. ఇది దేవుని సంతోష*పర్చింది.* దేవుడు అంగీకరించే విధేయత హృదయపూర్వక విధేయత (చూడు రోమీయులకు 6:17, 18).

## 7. వైఫల్యం vs. విజయం

ఛాయా రూపములోని అర్పణలు శుద్ధత యొక్క ఉద్దేశమును నెరవేర్చలేదు గాని, నిజస్వరూపములోని అర్పణ నెరవేర్చింది (10, 14 వచనాలు). వాస్తవికంగా చెప్పాలంటే, ధర్మశాస్త్రం యొక్క అసలు ఉద్దేశం పరిశుద్ధత లేదా శుద్ధతను సాధించడం. ఉదాహరణకు, లేవీయకాండములో వివరించబడిన పరిశుద్ధ యాజకత్వం ప్రకారం పరిశుద్ధ నిబంధనలోనున్న పరిశుద్ధ జనాంగము నిమిత్తం పరిశుద్ధ గుడారములో పరిశుద్ధ అర్పణలను చెల్లించడం. అయితే ఆఖరకు యాజకులు ప్రయత్నాలు ఈ ఉద్దేశమును నెరవేర్చలేకపోయాయి.

అయితే, "యేసుక్రీస్తు*యొక్క* శరీరము ఒక్కసారియే అర్పింపబడుటచేత ఆ చిత్తమును బట్టి మనము [క్రైస్తవులు] పరిశుద్ధపరచబడియున్నాము" (10ఎ; నొక్కి చెప్పింది నాది). యేసుని బలి అర్పణ "ఒక్కసారే" (10బి వ.) కాబట్టి, అది మాటిమాటికి కాదు మనమూ ఒక్కసారే పరిశుద్ధపరచబడియున్నాము. ఆయన బలి ఈ - ఉద్దేశమును నెరవేర్చింది - నెరవేర్చుతునే ఉంది.

## 8. తాత్కాలికము vs. శాశ్వతము

ఛాయా రూపము తాత్కాలికమైనది కాగా నిజ స్వరూపము శాశ్వతమైనది (9, 11-18 వచనాలు).

యాజకులు దినదినము సేవ చేయుటకు నిల్చుండవలసియున్నది (11ఎ వ.). (ప్రత్యక్ష గుడారములో ఆసనములు ఉండవు.) వారు ఎప్పుడూ హడావిడిగా ఉండేవారు; అదే అర్పణలను వారు మాటి మాటికి అర్పించవలసియుంటుంది (11బి వ.). ఇందుకు భిన్నంగా, యేసు "సదాకాలము నిలుచు ఒక్క బలిని అర్పించి ... దేవుని కుడిపార్శ్వమున *ఆసీనుడాయెను*" (12 వ.; నొక్కి చెప్పింది నాది). బలి అర్పణ ముగించబడింది.

యిర్మీయా 31:31-34లో చెప్పబడిన వాగ్దానం (హెబ్రీయులకు 10:15-17; చూడు 8:8-12). క్షమాపణను అందించే యేసుని సంపూర్ణ బలిని గురించినదే! ఆ బలి అర్పించబడింది కాబట్టి, క్షమాపణ అందుబాటులోకి తేబడింది. కాబట్టి "పాపపరిహారార్థ బలి యికను ఎన్నడూ ఉండదు" (18 వ.). "రెండవ బలి అర్పణ విధానమును" (యేసు బలి) స్థాపించుటకు మొదటి బలి అర్పణ (జంతుబలులు) తొలగించబడింది - ఇందుకు మనం ఆనందముగా లేమా?

## ముగింపు

మన వాక్యభాగమును బట్టి దీనికి "ఆఖరి మాట" అన్న పేరును కూడ ఇవ్వవచ్చునని పాఠం ప్రారంభంలోనే చూశాము. ఈ ఆఖరిమాట మీ ఆఖరి అవకాశం కావచ్చు. "తన శత్రువులు

తన పాదములకు పాదపీఠముగా చేయబడువరకు కనిపెట్టుచు దేవుని కుడిపార్శ్వమున [క్రీస్తే] ఆసీనుడయ్యాడు" (12, 13 వచనాలు). ఆయన తిరిగి వచ్చునప్పుడు ఇది జరుగుతుంది (చూడు 1 కొరింథీయులకు 15:23–25). ఆయన రాకడ నిమిత్తం నీవు సిద్ధమేనా? ఆయన బలి, రక్షణ నిజస్వరూపమును గుర్తించనంతవరకు నీవు సిద్ధము కానట్లే.

---

సూచనలు

[1]కొన్ని ప్రోత్సాహకర మాటల చేత ఈ వాదన కొంతవరకు అంతరాయం కలిగించింది (5:11–6:20). [2]ఈ వివరణ Plato యొక్క "Allegory of the Cave" నకు సమరూపముగా ఉన్నాయని గ్రీకు తత్వవేత్తలు గ్రహించారు.